పద్మాకర్ తెల్లబోయి ఎందుకు? అన్నాడు

ఆ మంత్రిగారు రావటానికి ఇంక ఎంత సేపు పడుతుందో ఏమిటో! నేనే టోపీ పెట్టుకుని ఆ ముఖద్వారం నుంచి లోపలికి వచ్చేస్తాను. మీరీ లోపల నిజంగానే మంత్రిగారు వచ్చారన్న ఉద్ధేశ్యంతో తీసినట్టు తెర తీయండి, నాటకం ప్రారంభిద్దాం తెర లేచాక ఈ పట్టు చీరె ప్రిన్సిపాల్ మాత్రం ఏం చేస్తుంది? సునాదమాల చేతిలో పుష్పగుచ్ఛం కేసి చూస్తూ అన్నాడు విహారి .

ఆ గుచ్ఛాన్ని ఆ అమ్మాయి మత్రిగారి కోసమే పట్టుకొని వున్నదని అతడికి తెలుసు.

*            *            *

ఆ రోజు రవీంద్ర కళాక్షేత్రంలో మినిష్టర్ సూర్యారావుని హత్యచేసే ప్లానూ దాన్ని ఎలా అమలు జరపాలో అన్న వ్యూహం రచించింది లాయర్ పరమేశ్వరం,

అనంతానంతస్వామికి పరమేశ్వరం మెదడు లాంటివాడు.

ప్రధానమంత్రిని నలుగురి మధ్యా చంపిన హంతకుడిని కూడ కోర్టులో వాదించి బయటకు తీసుకురాగల సమర్థుడు. అంత తెలివైనవాడు మంచికి అవతిలి వైపు వుండటం దేశం చేసుకున్న దురదృష్టం. అతడు ప్రధానమంత్రిని కూడ ప్రశ్నించ గల లాయరు. తన తెలివి తేటల్తో సుప్రీం కోర్టులో జడ్జీలని తికమక పెట్టగల సమర్థుడు.

సి.బి.ఐ డిప్యూటీ కమీషనర్ దృష్టి లాయరు పరమేశ్వరం మీద కూడా వుంది. అనంతానంతస్వామి తన విజయమంతా నాలుగు స్థంభాల మీద వుంది అని అంతరాంగికులతో అంటూ వుంటాడు. అందులో ఒక స్థంభం లాయర్ పరమేశ్వరం (తెలివి) మరో స్థంభం రామ్‌లాల్(బలం) మూడో స్థంభం ఒక రాజకీయ నాయకుడు (అధికారం) నాలుగో స్థంభం ఏమిటో ఎవరో డిప్యూటీ కమీషనర్ ఎంత ప్రయత్నించినా బయటకు రాలేదు. అనంతనంతస్వామి నవ్వులాటకు ఈ ఉదాహరణ ఇచ్చినా ఆ మాటల్లో నిజం వుందని డి.సి ..... సి.బి.ఐకి తెలుసు పరమేశ్వరానికి అమెరికన్ గూఢచారి సంస్థ, సి.ఐ.ఎ రష్యన్ గూఢచారి సంస్థ కె.జి.బి.లతో కూడ సమానమయిన సంబంధాలున్నాయని వినికిడి. అతడి తెలివి తేటలు అపురూపం. అనిర్వచనీయం అతడికి యాభయ్ ఏళ్ళు వుండవచ్చు. భారతంలో శకుని ద్రోణుడు మొదలయిన వారి అంశతో ఆ తెలివితేటల్తో పుట్టాడు. అతడి పథకం సరిగ్గా సాగితే మరో నాల్గయిదు సంవత్సరాల్లో అనంతానంతస్వామిని భారతదేశానికి నియంతని చేయబోతున్నాడు అతడు. దాదాపు పదిసంవత్సరాల కృషి వుంది దీని వెనుక. ఈరోజు జరగబోతూన్న హత్యా ప్రయత్నం దానికి మెట్టు.

అటువంటి పరమేశ్వరం ఎక్కిన కారు అప్పుడే రవీంద్ర కళాక్షేత్రంలో ప్రవేశిస్తూంది. అతడు తలెత్తి పై గుడ్డని చూసి నవ్వుకున్నాడు.

## "ఆఖరి పోరాటం"

ఇంకో అరగంట్లో ఇక్కడ రక్తం ఏరులై ప్రవహిస్తుంది రేపు పేపర్లో పెద్ద పెద్ద అక్షరాల్తో ఈ

వార్త ప్రముఖంగా ప్రచురింపబడుతుంది. పోలీసుల అసమర్థత గురించి వీలైతే మెజిస్టీరియల్ ఎంక్వయిరీ తరువాత అన్ని వార్తల్లాగే ఇదీ చప్పబడిపోతుంది. స్వామి స్విస్ అకౌంట్‌లో కోటి రూపాయలు క్రెడిట్.

ఆఖరి పోరాటం!

డబ్బున్నవాడిని డబ్బులేని వాళ్లు అందరూ కలిసి ఎదుర్కోవటం ఏ రంగస్థలం మీద చూసినా ఏ నాటకం చూసినా ఇదే థీమ్. చివరికి విప్లవ కారుడయిన హీరోనో రేప్ చేయబడిన హీరోయినో స్టేజి మీద ఉపన్యాసం యిస్తూ మరణించటంతో సమాప్తం. మరుసటిరోజు అదే స్టేజిమీద మరో ఆఖరి పోరాటం! అదే అఖరు అనుకుంటూ ఎన్నో ..... ఎన్నెన్నో పోరాటాలు.

పరమేశ్వరం గుడ్డాని చూస్తూ లోపలికి ప్రవేశించాడు, లోపల ఎన్నో ఆలోచనలతో..... రాష్ట్రంలో ముఖ్యమత్రి ప్రభావం చాలా లోతుగా పాతుకుపోయి వుంది. మరో పది సాంవత్సరాల వరకూ దాన్ని తొలగించటం కష్టం. అ స్థానాన్నించి ఆయన్ని ఎవరూ కదపలేరన్నది నిర్వివాదాంశం. ఆ పరిస్థితుల్లో స్వామి దగ్గరికి ఒక ఆఫర్ వచ్చింది.

ముఖ్యమంత్రిని గద్దె దింపితే కోటి రూపాయలు!! చాలా రహస్యంగా సంప్రదింపులు జరిగాయి.

ఇచ్చే వారి పేరు గోప్యంగా వుంచబడింది.

స్వామిలో గొప్పతనం అదే ఎవరికి ఎంతవరకూ తెలియజెయ్యాలో అంతవరకే చెప్తాడు. ఈ వ్యవవహారంలో మొదటిమెట్టు సూర్యారావు అనే మంత్రిని చంపటం. దీనికి ముఖ్యమంత్రి పదవి దిగటానికీ సంబంధం ఏమిటో స్వామికి పరమేశ్వరానికి మాత్రమే తెలుసు.

మినిష్టర్ సూర్యారావుని చంపే ప్రయత్నం చేసే బాధ్యత రామ్ లాల్‌ది.

ఆ సమయంలో అక్కడికి దూరంగా వుండి ఏదైనా గొడవ జరిగితే కోర్టునుంచి తమ వాళ్ళని బయటకు తీసుకొచ్చే బాధ్యత పరమేశ్వరంది.

ఇలా ఎవరి బాధ్యతలు వారికి అప్పజేప్పాడు స్వామి.

ఇక్కడ రామ్‌లాల్ గురించి కొంచెం చెప్పాలి. ఒక పరుగుపందెం క్రీడాకారుడు రోజు ఎలా ప్రాక్టీసు చేస్తాడో ఒక డాన్సరు రోజు నాట్యాన్ని ఎలా ప్రాక్టీసు చేస్తుందో అతడు క్రైమ్‌ని అలా ప్రాక్టీసు చేస్తాడు డబ్బు కోసం కాదు. అ ప్రాక్టీసు లేకపోతే తోచదు. ఒకరోజు ఎవరూ దొరక్కపోతే పనివాడిని పిలిచి బల్లమీద చేతులు పెట్టమంటాడు.

పాసేజ్ సినిమా చూశావా?

వాడు వణుకుతూ లేదు బాబూ అనడు.

నేను నిన్నే చూశాను. అంటూ రెండు లేడీ ఫింగర్స్ (బెండకాయలు) వాడి ఫింగర్సు పక్కనే పెట్టి కత్తి తీసుకుంటాడు. ..... చెప్పు బెండకాయలు తెగ్గోస్తానా? నీ వెళ్ళు తెగ్గోస్తానా? అందులో విలన్ ఇలాగే అడుగుతాడు.

వాడు దాదాపు ఏడుస్తాడు. జవాబు చెప్పాలి. లేకపోతే నీకే తెలుస్తుంది. నా వేళ్ళు

తెగ్గోస్తారు బాబూ బెండకాయలు తెగుతాయి నీకు నిజం చెప్పటం కూడ చేతకాదురా పోనీ అని వదిలేశా. ఈ సారి నిజం చెప్పకపోతే నిజంగా వేళ్ళు తెగ్గోస్తాను చెప్పు. ఈసారి దేన్ని తెగ్గోస్తాను.

బెండకాయల్ని బాబూ.

ఛాప్ ..... ఛాప్ ..... చాప్ వేళ్ళు ముక్కలు ముక్కలుగా తెగుతాయి వాడి ఆక్రోశాల మధ్య. అబద్ధం చెప్పావు అందుకే వేళ్ళు తెగాయి. నా తప్పుకాదురా అని నవ్వుతూ పోతాడు. అట్లాంటి క్రిమినల్ రామ్‌లాల్ రాత్రికి రాత్రి ఒక ఊరుని ఖాళీ చేయించగలడు జాతీయ కార్మిక సంఘాల్లో నాలుగు ఇతడి అధ్వర్యంలో వున్నాయి. పదిమంది అనుచరుల్ని వెంటేసుకుని అతడేదైనా నియోజక వర్గానికి వెళ్ళితే అక్కడ అతడు కోరుకున్న వ్యక్తి ఎమ్మెల్యే అవ్వవలసింది అతడేదైనా సమ్మె తలపెడితే, మళ్ళీ దయతో అతడు ఒప్పుకునే వరకూ ఆ రాష్ట్రం పారలైజ్ అవ్వవలసిందే అతడు స్వయంగా హత్యలు చేసే స్టేజీ దాటి పోయి చాలా రోజులైంది. పాత కేసులు చూసుకోవటానికి పరమేశ్వరం ఎలాగూ వున్నాడు.

అన్నీ కలిసి ఒక్క మాటలో చెప్పాలంటే

భారత సైన్యం దగ్గర వున్న ఆయుధాలకన్నా అధునాతనమైనవి అనంతానంతస్వామి దగ్గిర వున్నాయి. వాటి రక్షణ, వాటిని ఉపయోగించేదీ రామ్‌లాల్ ఆ వింగ్ కమాండర్

మినిష్టర్ సూర్యారావుని చంపటం రామ్‌లాల్‌కి పెద్ద సమస్య కాదు. తన నలుగురు అనుచరులీ్న నాలుగు స్థానాల్లో వుంచాడు. మినిష్టర్ సూర్యారావు మీద A-3 ఆయుధం పేలుస్తాడు. థియేటర్‌లో అతని చుట్టూ నాలుగు వరుసల్లో వాళ్ళ అనుచరులే వుంటారు. ఆయుధం పేలాగానే A-3ని కవర్ చేసేస్తారు. ఆ అయోమయం నుంచి పోలీసులు ప్రజలు తేరుకొనే లోపలే హంతకుండు బయటకు వచ్చేస్తాడు. ఒకవేళ A-3 పేల్చిన దాని వల్ల సూర్యారావు మరణించకపోతే వెంటనే వరుసగా A1, A4 పేలుస్తారు.

A-2 మాత్రం వీళ్ళతో కలవకుండ విడిగా వుంటాడు.

రామ్‌లాల్ అతడికి ప్రత్యేకమయిన సూచనలు కొన్ని ఇచ్చాడు స్టేజీ వెనక నుంచి ఈ ఆపరేషన్ అంతా అతడు చూసి ఏదైనా పరిస్థితి విషమిస్తే రంగంలోకి ప్రవేశించాలి

అతడు నెమ్మదిగా రంగస్థలం వెనక్కి బయల్దేరాడు.

ఆ జనంలోనే కలిసిపోయి దాదాపు వందమంది సి.బి.ఐ ఆఫీసర్లు వున్నారు. ఎలాగో ఒక టెర్రిరిస్టుని పట్టుకోవాలి మొత్తం అంతా బయటకు లాగొచ్చు. ఇంతకన్నా మంచి అవకాశం రాదు. అయితే ఇదంతా మంత్రికి ఏమాత్రం అపాయం లేకుండా జరగాలి.

డిప్యూటీ కమీషనర్ మనసులో పరమేశ్వరమే కదులుతున్నాడు.

ఆడిటోరియంలో రామ్‌లాల్ వున్నాడు. పరమేశ్వరం వున్నాడు. ఇది సులభమైన ప్లాన్ అయివుండదు ఏదో జరగబోతూంది.

నడకలో తేడాని చీఫ్ కళ్ళు వెంటనే పసిగట్టాయి.

*　　　　　　　　*　　　　　　　　*

తన మినిష్టర్ వేషాన్ని అద్దంలో చూసుకుంటూ కాలర్ పైకి లేపుకున్నాడు విహారి. టోపీ పెట్టుకుని బయటకు వస్తూ పద్మాకర్ కేసి చూసి నవ్వేడు. అప్పటికే పద్మాకర్ వెనకవైపు విహారి వెళ్ళటానికి ఏర్పాట్లు చేశాడు. అతడికిదంతా థ్రిల్లింగ్‌గా వుంది.

విహారి గ్రీన్‌రూమ్ మలుపు తిరగబోతూంటే ఒక యువతి అటు నుంచి పరుగున వస్తూ అతడిని ఢీకొంది అయితే ఆమె దాన్ని పట్టించుకోకుండా కంగారుగా పరమేశ్వరం వరుసలో కూర్చున్నాడు కవర్ చేయండి అని వేగంగా వెళ్ళిపోయింది. కనురెప్పపాటు కాలంలో జరిగిన ఈ సంఘటన విహారికి ఏమీ అర్థం కాలేదు

కాలేజీ ఫంక్షన్‌లో ప్రతివాళ్ళూ తమదే ఈ ఫంక్షన్ అన్నట్టు హడావుడి పడటం మామూలే అందులోనూ కళాశాల!!

అతడు మరిక దాన్ని పట్టించుకోకుండా, వెనుకనుంచి ఆడిటోరియమ్ బయటకు వచ్చి ముఖద్వారం దగ్గరకు వచ్చాడు. అప్పటికే పద్మాకర్ అక్కడ మరో ఇద్దరు స్నేహితుల్ని ఏర్పాటు చేసినట్టున్నడు. వాళ్ళూ నటులే కాబట్టి సీరియస్‌గా విహారి మెడలో దండవేశారు అదృష్టవశాత్తు ప్రిన్సిపాల్ అక్కడలేదు. విహారి మరింత హుందాతనం తెచ్చుకుని చుట్టూ వున్నవాళ్ళ నమస్కారాలు అందుకుంటూ పూలదండతోనే ద్వారం దగ్గిరకు సమీపించాడు.

సునాదమాల వళ్లంతా చెమట్లు పడుతున్నాయి. చేతిలో పుష్పగుచ్ఛం వణుకుతోంది. మంత్రిగారంటే ఏ ఏభై ఏళ్ళవాడో అనుకుంది. ఇలా యువకుడు అనుకోలేదు. ఎలా పట్టుకుని అందిస్తే ఆ అమంత్రిగారి వేళ్ళు తనకి తగలకుండా వుంటాయా అని మధన పడుతూంది.

విహారి దగ్గిరకు వచ్చేస్తున్నాడు.

స్పృహ తప్పి తూలి పడిపోతానేమో అన్నట్లుగా వుంది మాలకి.

గుచ్ఛాన్ని ఎలాగో ఒకలాగా అందించి హమ్మయ్య అన్నది వూపిరి పీల్చుకోబోయింది. విహారి విశాలమైన చిరునవ్వుతో దాని అందుకుని ఆమెతోపాటే వదిలేశాడు.

అనుకున్నంతా అయింది.

సునాదమాల గుండె ఆగిపోయింది. ఒక స్వేదబిందువు మెడమీద నుంచి గుండెల మధ్యకి చెరింది. వంగి దాన్ని తీసుకోబోయాడు అదే సమయానికి ఆమె కూడ వంగింది. దాన్ని అతడే ముందు అందుకుంటూ సాధారణంగా ఇటువంటి సమయాల్లోనే తలల్లు తగిలేది అన్నాడు. ఆమెకది సరిగ్గా వినిపిచంలేదు లేడిలా బెదురుతూ చూస్తోంది. ఈలోపులో ప్రిన్సిపాల్‌కీ వాస్తవం తెలిసి భారీకాయంతో రొప్పుతూ పరుగెత్తుకు వచ్చింది. సూర్యారావు బదులు మరో మంత్రిని చూసి విస్తుబోయింది. ఈ లోపులో అసలు మంత్రి దూరంగా దిగుతూ కనపడ్డాడు అవిడ అటు పరుగెత్తింది.

మీ పేరు అన్నాడు విహారి.

సు ..... సు ..... సునాదమాల

సుస్సుస్సునాదమాలా?

ఆమె మరింత కంగారుపడి ఒక్క సు యే అంది గాబరాగా.

ఒక సుయేనా? మూడు సులులేవా? అని అడుగు ముందు కేసి నా పేరు నీకు తెలుసా? అని అడిగాడు. ఆమెకి అతడిని ఫోలో కాక తప్పలేదు.

సు ..... సు ..... సూర్యారావుగారు.

మూడు సులు లేవు ఒక్క సుయే భావ రహితంగా అన్నాడు ఆమె నోటి తడి ఆరిపోతూంది. ఈసారి స్వేదపు చుక్క పొత్తి కడుపు మీద నుంచి మోకాలి మీదకు జారింది. చుట్టూ అసెంబ్లీలా జనం. ఒక్కహితురాలు కూడ కనబడలేదు.

ఏం చదువుతున్నావమ్మాయ్ నువ్వు? ఆమె ఆగిపోతే వెనక్కి చూస్తూ అడిగాడు.

ఆమె చెప్పింది.

ఈ లోపులో నెమ్మదిగా రంగస్థలం మీద కర్టేన్ తెరుచుకుంది. అతడామెని మరో ప్రశ్న అడగబోతూంటే అప్పుడు వినిపించింది అదే అతడు చేసిన తప్పు.

A-3 అతనే మంత్రి అనుకున్నాడు.

స్టేజీ మీదకు మంత్రిగాని తీసుకు వెళుతున్న వారిని కూడా చంపెయ్యమని అతడికి ఇన్‌స్ట్రక్షన్స్. A3 పేల్చిన గుళ్ళు స్టేజిని చిన్నాభిన్నం చేశాయి. ఈ లోపులో డిప్యూటీ చీఫ్ పిస్టల్ తీయటం, A3ని కాల్చటం జరిగిపోయాయి. ఆ గురి ఎంత సూటిగా వెళ్ళిందంటే A3 చేతిలోకి నిలువునా దూసుకుపోయి మోచేతిని విరగగొట్టింది. అతడు పెట్టిన కేక గాల్లో ప్రతిధ్వనించింది.

డిప్యూటీ చీఫ్ చర్యలకన్నా వేగాంగా ఆలోచించ కలవారు ఆ హాల్లోనే ఒకరు వున్నాడు లాయర్ పరమేశ్వరం.

A2 దొరికిపోయాడని అతడికీ తెలుసు. ప్రాణాలతో దొరక్కూడదు అని కూడా తెలుసు. వెనుక బాల్కనీలోకి చూసి సైగచేశాడు. రామ్‌లాల్ వెనుక నుంచి A3ని కాల్చాడు అతడి మెదడు పేలిపోయి ముక్కలు గాలిలోకి లేచాయి హాలంతా విభ్రాంతి చెందింది. కానీ క్షణం సేపట్లో మాత్రమే కెవ్వు కెవ్వున అరుపులు హాహాకారాలు .....

రామ్‌లాల్ అతడి అనుచరులు ప్రొఫెషన్స్ తమ పనులు ఈ గొడవతో సంబంధం లేకుండా చేసుకు పోతున్నారు A3ని చంపింది సి.బి.ఐ వాళ్ళు అనుకుంటారని రామ్‌లాల్‌కి తెలుసు.